రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దు

## కెజిబివి పాఠశాలను సందర్శించిన విద్యాధికారి

**మర్పల్లి, జులై 6 , ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని కేజీబీవి పాఠశాలను బుచన్‌పల్లి గ్రామంలోని జడ్పిహెచ్చ్‌యస్ పాఠశాలను వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుక దేవి శనివారం నాడు పాఠశాలలను సందర్శించారు. కేబీవి పాఠశాలలో విద్యార్థులకుపాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్,యూనిఫామ్స్ అందరికి అందాయా.. లేద అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమర్థ్యం కోసం పాఠాలను చదివించారు. విద్యార్థుల నైపుణ్యతను పెంపోందించాలని విధి నిర్వహణ పట్ల ఉసాధ్యాయులు నిర్లక్ష్యం చేయరాదని ఆమె అన్నారు. విద్యార్థులను తీర్చిదిదే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆమె అన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు ఎంత వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల వసతుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. భూచన్‌పల్లి పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకోడానికి పాఠశాలను చదివించారు. పాఠశాల వాతావరణం బాగుందని ప్రశంసించారు.

# సెల్‌ఫోన్ల చోరీ నిందితుడికి రిమాండ్

**ఘట్‌కేసర్, జులై 6, ప్రభాతవార్త:** ఓఇంట్లో మూడు సెల్‌పోన్లు దొంగిలించిన నిందితుడుని అరెస్ట్ చేసి శనివారం కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బ్రూక్‌బాండ్ కాలనీకి చెందిన రీనాదేవి ఇంట్లో వివోవై200ఈ, వివో21, రెడ్మి10 పోన్లు చోరికి గుయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శనివారం ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసులు అతని అదుపులోకి తీసుకొని విచారించి జేబులు చూడగా అతని వద్ద మూడు సెల్‌పోన్లు దొరికాయి. దీంతో పోలీసులు అతన్ని ప్రశ్నించగా తన పేరు సొంకమ్లే ఉమేశ్ (20) అని చెప్పారు. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా కందార్ గ్రామానికి చెందిన ఉమేశ్ ఘట్‌కేసర్ మున్సిపల్ రాంనగర్‌లో అద్దెకు ఉంటున్నాడని తెలిపారు. విచారణలో బ్రూక్‌బాండ్‌కాలనీలోని ఓఇంట్లో మూడు సెల్‌పోన్లు దొంగలించినట్లు తెలిపారు. పోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టు రిమాండ్ చేసినట్లు సీఐ సైదులు తెలిపారు.



శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

# ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి

**కొత్తూర్, జులై 6, ప్రభాతవార్త :** అఖండ భారతనికి, దేశ ఐక్యతకు భారతీయులందరూ పాటుపడాలని బీజేపీ నాయకులు తెలిపారు. శనివారం జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కొత్తూర్ మండలంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంగలి రమేష్, బీజేపీ కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజ్‌చారి ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి ఉత్సహాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ....ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదని కాశ్మీర్‌లో 370ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. అఖండ భారతానికి, దేశ ఐక్యతకు నాంది పలికిన గొప్ప మేధావి అని అన్నారు. అదేవిధంగా దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిందంటే దానికి కారణం పూర్వంలో సిద్ధంతాలతో కూడిన జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్రీ శ్యాం ప్రసాద్‌ముఖర్జీ వల్లనే అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీజేపీ దేవల్లి ఆశోక్‌గౌడ్, కొత్తూర్ మండలం ప్రధాన కార్యదర్శి శివలింగం, బీజేపీ సీనియర్ నాయకులు శేఖర్‌గౌడ్, అంబటి శ్రీశైలం, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కేశంపేటలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి

**కేశంపేట, జులై 6 ప్రభాతవార్త** కేశంపేట మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణలో శనివారం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను బిజెపి మం డల అధ్యక్షుడు రోళ్ల రఘురాం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రఘురామ్‌గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్‌ను మిగిలిన భారతదేశంలో విలీనం చేయాలనే లక్ష్యంతో అమరుడయ్యారని ఆర్టికల్ 370ని ఉల్లఘించినందుకు ఆయనను 45 రోజులపాటు నిర్బందించారని దీని ప్రకారం భారతీయులు కాశ్మీర్‌లోకి ప్రవేశించడానికి అనుమతి తీసుకోవాలి. జైలులో అతని మరణం దేశాన్ని కదిలించింది మరియు పర్మిట్ వ్యవస్థ ముగిసింది. ఆ యన జీవితం దేశభక్తులందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మోటే శ్రీనివాస్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మల్లుమ్కర్ శివాజీ మండల ఉపాధ్యక్షుడు ఐల య్య ఉదుత హరికృష్ణ మండల ప్రధాన కార్యదర్శి పద్మ కృష్ణయ్య ముదిరాజ్ తట్టేపల్లి నరసింహ మండల శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు భూసమోని కృష్ణ య్య ముదిరాజ్ మహేష్ ఆర్ రమేష్ మండల బూత్ అధ్యక్షుడు రాఘ వేంద్ర చారి వెంకటేశ్వరజి పుట్నాల శ్రీను శ్రీకాంత్ లాలమోని యా దగిరి బిజెవైఎం యువనాయకులు పాలది శ్రీనివాస్ సీనియర్ నాయకులు బైరమోని మల్లేష్ దాసరి యాదయ్య శ్రీకాంత్ కమలేకర్ మహేం దర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో..



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, జులై 6, (ప్రభాతవార్త) :** జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిబాలాజీ టౌన్‌షిప్ లోని ఆయన స్వగృహంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశం కోసం చరితాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న గొప్ప మేధావి శ్యామ్ ముఖర్జీ అని ఆయన కొనియాడారు. ఆయన లేకుంటే జన్ సంఘ్ లేదని, జన్ సంఘ్ లేకుంటే భారతీయ జనతా పార్టీ లేదని అన్నారు. ముఖ్యంగా కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అనే ఎజెండా ఉండేదికాదని అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ నహి చలుంగా అనే నిదాదంతో ఆయన ముందుకెళ్లారని పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కొనియాడారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆయన స్వగృహంలో బీజేపీ పార్టీ నాయకులతో కలిసి పండ్లు, తదితర మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఇస్నాతి శ్రీని వాస్, మోహన్‌సింగ్, ఆకుల ప్రదీప్, వెంకటేష్, రవీందర్‌రెడ్డి, అభిరామ్, శ్రీనివాస్‌రెడ్డి, గణేష్, మహేందర్‌రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల ఎస్సై బదిలీ

**ఆదిభట్ల జులై 6,ప్రభాతవార్త :** ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ బదిలీ అయ్యారు. రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశాలు జారీ చేశారు. ఆదిభట్ల ఎస్సైగా నిధులు నిర్వహిస్తున్న లింగారెడ్డి హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కాగా ఆదిభట్లకు లింగారెడ్డి స్థానంలో కె రాజు బదిలీగా వచ్చి నిధులు నిర్వహించనున్నారని తెలిపారు.

# పోతాయిపల్లిలో నలుగురు నిందితుల అరెస్ట్,రిమాండ్

- రియల్ ఎస్టేట్ వ్యాపారి నుంచి డబ్బులు దోపిడి చేయాలన్న దొంగల కుట్ర భగ్నం
- పరారీలో ఉన్న మరో నలుగురి కోసం గాలింపు



దోపిడి దొంగల ముఠాను పట్టుకుని అరెస్ట్ చేసిన శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, అదే విధంగా వారి నుంచి మహీంద్రజీప్‌కారును, కత్తులను, ఫోన్లను,మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**శామీర్‌పేట, జూలై 6, ప్రభాతవార్త**

పోతాయిపల్లి గ్రామంలో ఓ రియల్ ఏస్టేట్ వ్యాపారి నుంచి అదే విధంగ మరి కొందరి ధనవంతుల ఇళ్లలో చోరీ చేయటానికి సిద్ధమవుతున్న నలుగురు దోపిడి దొంగలను శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. అయితే ఈ దొంగల ముఠాలో ఎనిమిది మంది దొంగలు ఉన్నట్లు, వీరిలో నలుగురిని పట్టుకుని విచారించి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం పోతాయిపల్లి గ్రామంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు రెండు బైక్‌లపై అనుమానస్పదంగ సంచరిస్తుండగ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న శామీర్‌పేట పోలీసులు అనుమానించి ఆ నలుగురిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని అన్నారు. వీరిని విచారించగ పోతాయిపల్లిలోని ధనవంతుల,ఓ రియల్ ఏస్టేట్ వారి ఇళ్లలో చోరీ చేయటానికి వారు వచ్చినట్లు తెలిపారు. ఓ కిరాయి గ్యాంగ్‌ను కూడ పిలిపించుకుని దోపిడీ చేయాలని ప్రణాళికలు వేసుకున్నట్లు వారు తెలిపారని అన్నారు. నిందితులు వివిధ వృత్తులు చేసే వారని, సంపన్నుల నివాసాల నుంచి దోచుకోవాలని, సులువుగా డబ్బులు సంపాదించవచ్చని భావించి చోరీ కుట్రలకు దిగారన్నారు. పోతాయిపల్లిలో ఓ రియల్ ఏస్టేట్ వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని అతని ఇంట్లో డబ్బులు ఉన్నాయని తెలుసుకుని చోరీ చేయటానికి యత్నం చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్‌కు చెందిన రియల్ ఏస్టేట్ వ్యాపారి చింతల రాంరెడ్డి, తైక్వాండో ట్రైనర్ సలీమ్ తమీమీ, ఆటో డ్రైవర్ జెరిపోతుల భూమయ్య, పెనుబెల్లి శ్రీనివాస్ అందరు కలిసి పైన తెలిపిన వ్యక్తి నుంచి డబ్బులు దొంగతనం చేయటానికి అందరు కలిసి కుట్రపన్నినట్లు తెలిపారు. దీనికి గాను రాంరెడ్డి, సలీమ్‌తమీమి కు 3లక్షల రూపాయలు (సుఫారి) చోరీ పథకం ప్రకారం చేయటానికి ఇతర రాష్ట్రాల ముఠా పంపించారని, సంపన్నుల ఇళ్లలో డబ్బులు దొంగతనం చేసి సంపాదించవచ్చని ప్లాన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్ కోసం హైదరాబాద్ నుంచి వచ్చిన తౌసిఫ్‌పాషా, సహా కేరళ నుంచి అనోసి యేట్లను నియమించుకున్నారని అన్నారు. పోతాయిపల్లిలోని రియల్ ఏస్టేట్ వ్యాపారి నివాసంలో బక్రీద్ పండుగ తరువాత చోరీ చేయాలని ప్లాన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 5న పోతాయిపల్లి గ్రామంలోని విరించి ఫార్మా కంపెనీ దగ్గర వారి చివరి నిఘాలో నలుగురు అనుమానస్పదంగ ఉంటూ పారిపోయేందుకు ప్రయత్నించగ వారిని పోలీసులు పట్టుకోవటం జరిగిందన్నారు. వారు పోలీసుల విచారణలో నేరాన్ని ఆ నలుగురు అంగీకరించటంతో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించటం జరిగిందన్నారు. మరో నలుగురుకూడ కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నట్లు తెలిపారని పోలీసులు అన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారి నుంచి పదునైన రెండు కత్తులు, మూడు మోటర్‌సైకిళ్లు, ఒక మహింద్రా కార్, 5 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. మిగిలిన మరో నలుగురు కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన వారు పరారీలో ఉన్నట్లు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



ఘట్‌కేసర్‌లో బాబుజగ్జీవన్‌రాంకు నివాళులు అర్పిస్తున్న చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌అలీ



బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, జులై 6, ప్రభాతవార్త:** అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమానికి జగ్జీవన్‌రాం అందించిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో శనివారం మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ ఆధ్వర్యంలో మాజీ ఉపప్రధానమంత్రి స్వర్గీయ బాబుజగ్జీవన్‌రాం 38వ వర్ధంతి నిర్వహించారు. మున్సిపల్ యంనంపేట్ చౌరస్తా డానో కంపెనీ ఎదురుగా ఉన్న బాబుజగ్జీవన్‌రాం విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దళిత జాతి అభ్యున్నతికి జగ్జీవన్‌రాం ఎంతగానో కృషి చేశారని ఆయన ఆశయ సాధనలకు కృషి చేయాలని చైర్‌పర్సన్ పావని జంగయ్యాదవ్ సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా మాజీ సభ్యులు చిలుగూరి మంకయ్య, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, మామిండ్ల చిత్తారి యాదవ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, నాయకులు మొత్కుపల్లి శ్రీనివాస్, ఎండి.సిరాజుద్దిన్, బొక్క సత్తిరెడ్డి, ఏనూతల నాగేశ్, కడుపొల్ల సుధాకర్, రాజారత్నం, మేకల సునీల్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు అహర్నిశలు కృషి చేసిన నాయకుడు బాబు జగ్జీవన్‌రామ్

**కడ్తాల్, జులై 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంతో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ అధ్యక్షులు ముసలి మహేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రామకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ దశరథ్‌నాయక్, ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి గురించి అహర్నిశలు శ్రమించి ఎన్నో హక్కులను సాధించిపెట్టిన గొప్ప వ్యక్తి అని ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా దేశంలో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా మొదటి ఉప ప్రధానిగా కేంద్ర మొదటి కార్మికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి దళిత నాయకుడని ఆయన సేవలు ఆదర్శంగా తీసుకొని యువకులు ముందుకు వెళ్లాని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో మంగళపల్లి నరసింహ ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్, మంకీ శ్రీను, సిద్ధిగారి వెంకటేష్, సిద్ధిగారి దాసు, పాండు, కొప్పు కృష్ణ, సిద్ధిగారి సురేష్, కాలేశ్రీను, కంబాలపల్లి అంజి, కంబాలపల్లి శ్రీకాంత్, కాళ్ల అంజి, కాళ్ల నిరంజన్, మధు, కిరణ్, నరేష్, శ్రీను, మురళి, రాజశేఖర్, నాయకులు మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, లాయక్ అలీ, జల్కం నాగార్జున, రాజేష్ పాల్గొన్నారు.

## చేవెళ్లలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి

**చేవెళ్ల, జులై 6 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చేవెళ్లలో బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతిలోకి తీసుకొచ్చేందుకు పోరాడిన ఘనత బాబు జగ్జీవన్‌రామ్ దక్కుతుందన్నారు. జనం కోసం తన 50 ఏళ్ల జీవితాన్ని అంకితం చేసి, దేశంలోనే దళితుల్లో ఉప ప్రధానిగా పనిచేసి, తన రాజకీయ జీవితంలో ఒక్క మచ్చలేకుండా తన ప్రయత్నంలో శభాష్ అనిపించుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. రాబోయే రోజుల్లో బాబు జగ్జీవన్ రామ్ సేవలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం జగ్జీవన్‌రాం కృషి

**ఘట్‌కేసర్, జులై 6, ప్రభాతవార్త:** అంటరానివారి సమానత్వం కోసం ఆల్‌ఇండియా డిప్రెస్డ్‌క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించిన మహనీయుడు జగ్జీవన్‌రాం అని కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ అనుబంధ గ్రామం లింగాపూర్‌లో మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబుజగ్జీవన్‌రాం 38వ వర్థంతిని నిర్వహించారు. లింగపురం గ్రామ నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన బాబు వర్ధంతి కార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ విచ్చేసి జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. దేశంలో హరితవిప్లవం, భారతదేశ వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో కేంద్ర వ్యవసాయ మంత్రిగా జగ్జీవన్‌రాం 1974లో కరవు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, వేముల శంకర్‌గౌడ్, నాయకులు పెంద్యాల యాదగిరి, గుగ్గిళ్ల చంద్రారెడ్డి, చుంచు సంజీవ, తుటి స్వామి, వద్యా దేవ్‌సింగ్‌నాయక్, జలగం వంశీ తదితరులు పాల్గొన్నారు.




బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్, రాఘవేందర్



లింగాపూర్‌లో జగ్జీవన్‌రాంకు నివాళులు అర్పిస్తున్న మహేశ్‌గౌడ్ తదితరులు

# సైబర్‌నేరాలు, ఏఐపై విద్యార్థులకు అవగాహన

**ఘట్‌కేసర్, జులై 6, ప్రభాతవార్త:** విద్యార్థులు డిజిటల్ లిటరసీపై అవాహన పొందాలని ఏయూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ.మల్లికార్జున్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం ఈఈఈ, సీఐఎస్, ఏయూ ఎస్‌బిసి, ఎన్ఎస్ఎస్ యూ నిట్-3 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాలు సంయుక్తంగా కాచవానిసింగారంలోని మండల పరిషత్ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో 'డిజిటల్ లిటరసీ థ్రయ్ టాక్స్‌టు థాట్స్' అనే ఔట్ రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. విద్యార్థులకు ఏఐ, పెరుగతున్న సైబర్‌నేరాలపైన అవగాహన కల్పించారు. డాక్టర్ ఎం.తృప్తి, లక్ష్మికాంత్‌రెడ్డి, టి.విద్యాసాగర్, కె.అనిశ్చంద్రలు పాల్గొని పలు అంశాలపై తెలియ జేశారు. ఈసందర్భంగా ఏఐ విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ఇంజనీరంగ్ డీన్ వి.విజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలుసుకున్నారు.

# ఉచిత వైద్య శిబిరం పేదలకు వరం

## మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి

**చేవెళ్ల, జులై 6 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిభిరాలు పేదలకు వరమని మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిదిలోని మల్కాపూర్ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరం నిరుపేద ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల పరీక్షలు చేసి సామాన్య ప్రజలకు సేవలు చేయడమే కాకుండా మందులు ఉచితంగా అందించారని, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం వారి సేవలు ఎన్నటికి మరువలేనివని, అభినందనీయమని అన్నారు. నరేందర్‌గౌడ్, యాదిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విఠల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## -జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని




విద్యార్థులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

**హుస్నాబాద్‌రూరల్, జూలై06, ప్రభాతవార్త**

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని నాగారం రోడ్డులో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (కళాశాల)లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాద్యమాలకు దూరంగా ఉండాలని, వాటి ద్వార జరిగే అనర్థాలను గురించి వివరించారు. ప్రతీ పాఠశాలల్లో, కళాశాలల్లో జూనియర్లను సీనియర్లు ఏడిపించడాన్ని ర్యాగింగ్ అంటారని ఇది మన దేశ సంస్కృతి కాదన్నారు. అయిన మన దేశంలోకి చొరబడిందని గుర్తు చేశారు. ర్యాగింగ్ చేశారని ఎవరైనా ఫిర్యాదు చేస్తే చేసిన వారికి ఎలాంటి శిక్షలు విదిస్తారో వివరించారు. చిన్నతనం నుండే విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ల లక్ష్యం దిశగా చదివుతూ కన్నతల్లి తండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మార్తా, ఎజిపి కన్నోజు రామకృష్ణ, జూనియర్ న్యాయవాదులు దీకొండ ప్రవీణ్, రాజశేఖర్, మాధవి, జేరిపోతుల రవిందర్, రాజ్యలక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేతకి 45 రోజుల ఆదాయం రూ. 19లక్షల 50వేలు

**ఝరాసంగం, జులై 6, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వ తీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ హుండీని శనివారం ఆలయ ఆవరణలో లెక్కించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల (కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ) నుంచి స్వామి వారి చెంతకు గత 45 రోజులుగా దర్శిం చుకున్న భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా హుండీలో సమర్పించుకున్న నగదును కామారెడ్డి జిల్లా శ్రీ రాజరా జేశ్వరి సేవస మితి వారు హుండీని సిసి కెమెరాల నిఘాలో లెక్కించారు. 45 రోజు లు భక్తులు సమర్పించుకున్న హుండీ ని లెక్కించగా 19లక్షల 50వేల 801 రూపాయలను భక్తులు సమ ర్పించుకున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బసయ్యస్వామి, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, రికార్డు అసిస్టెంట్ రేమేష్, సంగమేశ్వర్ సాయిలు తెలిపారు.

## బండ్లగూడను ఆదర్శ కార్పొరేషన్‌గా మారుస్తాం : ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, జూలై 5 ప్రభాతవార్త :** బండ్లగూడను ఆదర్శ కార్పోరేషన్‌గా మార్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ కార్పోరేషన్‌లోని 1,5,13,21.వార్డులలో రూ.2.33.కోట్లతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను మేయర్ లతాగౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపిస్తున్నామ న్నారు. నిత్యం ప్రజల మద్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేస్తుం డడం వల్లనే గత 16.ఏళ్లుగా నాకు అండగా నిలుస్తు, నన్ను అసెంబ్లీకి పంపి స్తున్నారని తెలిపారు. ప్రజల మధ్యన ఉండే నాయకులను ప్రజలు ఎప్పుడూ తమ నేతలుగా ఎంపిక చేసుకుంటారని పేర్కొన్నారు. ఏ నమ్మకంతో ప్రజలు మమ్ములను తమ పాలకులుగా ఎంపిక చేసుకున్నారో, ఆ నమ్మకంను మరింత పెంచుకునేందుకు నాయకులు కష్టపడాలని సూచించారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పాలకులు ముందుండాలన్నారు. పదవులలో కూర్చున్న తరువాత ప్రజలను మరిచిపోతే ఎన్నికల్లో వాతలు పెడ్తారని పేర్కొన్నారు.

# మిర్జాపల్లిలో రైళ్లు ఆపాలి

**చిన్నశంకరంపేట, జూలై 6, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండల పరిధిలోని మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో అజంతా, రాయలసీమ, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు నిలపాలని, నార్సింగ్ మండల ప్రజలు కొరుతున్నారు. ఈ మేరకు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, దక్షిణ మధ్య రైల్వే అధికారులకు రెండు మండలాల ప్రజలు శనివారం వినతి పత్రం అంద చేశారు. గతంలో అజంతా రైలు మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆగేదని, ప్రస్తుతం వడియారం రైల్వే స్టేషన్‌లో ఆగుతుందని వారు తెలిపారు. రాయలసీమ, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, మీర్జా పల్లి, వడియారంలో ఆగకపోవడం 30 కిలోమిటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి వరకు వెళ్లి రైలు ఎక్కాల్సి వస్తుందని అన్నారు. కామాఎడ్డిలో రైలు ఎక్కినప్పటికి ఆ రైలు మిర్జాపల్లి మీదుగానే వెళ్తుంది. ప్రయాణ భారం పెరుగుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రధానంగా ఇక్కడ ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఉండటంతో తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక నుండి రోగులు చికిత్స కోసం వస్తుంటారు. మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆ మూడు రైళ్లు కనుక ఆగితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని, 44వ జాతీయ రహదారికి చేరడానికి అనుకూలమైంది. గతంలో కూడ దక్షిణ మధ్య రైల్వే అధికారులకు వినతి పత్రం అందించామని, కొత్తగా ఎంపికైన ఎంపీ రఘునందన్ రావు చోరవ తిసుకొని ఆ మూడు రైళ్లు మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆగేలా చర్యలు తీసుకోవాలని, రెండు మండలాల ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని కోరుతున్నారు.

# అమీన్‌పూర్‌లో పురపాలక డైరెక్టర్ పర్యటన

**-పెద్ద చెరువును పరిరక్షించండి**
**-డబుల్ బెడ్‌రూం ఇండ్లపై ఆరా**
**-మార్కెట్ పనుల పరిశీలన**
**-పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమిషనర్ జ్యోతిరెడ్డి**



అమీన్‌పూర్ మున్సిపాలిటీలో పర్యటిస్తున్న డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ ఐఏఎస్

**అమీన్‌పూర్, జూలై6 ప్రభాతవార్త:**

డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ ఐఏఎస్ అమీన్‌పూర్‌లో పర్యటించారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఆక్రమణలకు గురి కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ ఐఏఎస్ ఆదేశించారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమీషనర్ జ్యోతిరెడ్డిలతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఇక్రిశాట్ కాలనీ, మధుర నగర్ కాలనీలలో పర్యటించి డోర్ టూ డోర్ చెత్త సేకరణ, యుజీడీ ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర రాజధానికి సరిహద్దుల్లో ఉన్నందున నూతన కాలనీలతో పాటు నివాసాల సంఖ్య కూడా పెరుగు తుందని, అందుకు అనుగుణంగా నిధుల కేటాయింపు చేపట్టాలని, పారిశుధ్య సిబ్బంది నియామకం అవసరం ఉంటుందని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఐఏఎస్ గౌతమ్‌ని కోరారు. అనంతరం మార్కెట్ నిర్మాణపు పనులను పరిశీలించి నిర్ధేశించిన లక్ష్యంలోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, చెత్త దిగుమతి వివరాలను ట్రాన్స్‌పోర్ట్ ద్వారా చెత్త రవాణా తదితర వివరాలను డీఈ వెంకట రమణను అడిగి తప్రతి రోజు చెత్త సేకరణ సక్రమంగా జరగాలని, చెత్త రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకో వాల్సిందిగా పలు సూచనలు చేశారు. తదుపరి నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల వద్దకు వెళ్లి ఇండ్ల యజ మానులను కలిసి అక్కడ వసతులు, కేటాయింపుల వివరాల గురించి, లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయగాను సౌకార్యాల విషయమై కమీషనర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్సిపల్ ఆర్‌వో వెంకట రామయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అంజనీకుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, శశికు మార్, జవాన్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక పర్యటన

**-ఆర్డీవో కార్యాలయంలో ధరణి దరఖాస్తుల పరిశీలన**
**-పెంపుడు జంతువులకు యాంటి ర్యాబిస్ వ్యాక్సిన్ వేయాలని సూచన**
**-ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశం**
**-పట్టణంలో అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



నర్సాపూర్ బస్టాండ్‌లో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్



ఆర్టీసి బస్‌లోఉచితంగా ప్రయానిస్తున్న మహిళలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నర్సాపూర్ జూలై 6. ప్రభాతవార్త :**

నర్సాపూర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ కాహుల్ రాజ్ శనివారం అకస్మిక పర్యటన గావించారు. ఈమేరకు నర్సాపూర్‌వెటర్నరీ దవఖానాలో నిర్వహించిన పెంపుడు జంతువులకు ర్యాబీస్ వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నర్సాపూర్‌పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి ధరణీ దరఖాస్తుల పరిశీలించి వాటి వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. నర్సాపూర్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అక్కడ ఉన్న బ్సులో ప్రయాణించి మహిళలతో ఉచిత బస్సు ప్రయాణం గురించి అడిగి తెలుసుకున్నారు. నర్సాపూర్ పట్టణంలో అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నర్సాపూర్ పట్టణంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ,పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నర్సాపూర్‌పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లాకలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మబాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న దరణి దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ధరణి దరకాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై మండలాల వారిగా వివరాలుఅ డిగి తెలుసుకున్నారు. దరఖాస్తులుక్షేత్ర స్థాయిలో విచారణ, రికార్డు ల పరిశీలన పూర్తవుతున్న పేపధ్యంలో ఈ దరఖాస్తులను ఎప్పడి కప్పుడూ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తు డిస్పోస్ చేయాలన్నారు. ఈ మేరకు అర్‌ఎస్‌ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వేనంబర్ లు, సక్సేషన్, మ్యూటేషన్ తదితర సమస్యల పకిష్కారానికి తీసుకునే పద్దతుల పై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరివీలించారు.

**పెంపుడు జంతువులకు యాంటి ర్యాబీస్ వాక్సిన్‌వేయించాలి: జిల్లా కలెక్టర్**

ప్రజలకు జంతువుల నుండి సంక్రమించే జూనోటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పించి పెంపుడు జంతువులకు ర్యాబిస్ వాక్సిన్ వేఇంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నర్సాపూర్‌పట్టణంలోని పశువైద్య శాలలో నిర్వహించిన ర్యాబిస్ వాక్సిన్ వేసె కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మ్టాల్లడుతూ మూగజీవాల పెంపకంలో అప్రమత్తత ఎంతో అవసరమని అన్నారు. మనం ఎంతో అభిమానంతో పెంచుకునే కుక్కల నుండి ర్యాబిస్, గజ్జి, పశువులు, మేకలు, గొర్రెలు వంటి గడ్డి తినే జంతువుల నుండి అంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు మనుషులకు సోకుతాయని అన్నారు. ఈ సంక్రమిత వ్యాధులనే జూనోసిస్ వ్యాధులని అంటారని తెలిపారు. ఈమేరకు పెంపుడు జంతువుల పెంపకందారులు తమ పెంపుడు జంతువులకు ఈ వ్యాధి లక్షణాలు రాకుండా ముందు జాగ్రత్తగా చర్యగా వెంటనే ఈ వాక్సిన్ తప్పక వేయించుకోవాలని ఆయన సూచించారు.

**నర్సాపూర్ ఆర్టీసి బస్టాండ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

నర్సాపూర్‌పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా బస్టాండ్ చుట్టు కలియ తిరగి రోడ్లను, భవనాలను, రికార్డులను అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యాలు కల్పించవద్దన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆర్టీసి బస్టాండ్‌ను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ప్రయాణీకులకు అన్ని సౌకర్యాలుకల్పించాలన్నారు. వర్షాకాలంలో బస్టాండ్ లో నీరునిల్వ లేకుండా చూడాలన్నారు. బస్ వేళలో సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన ఉచిత బస్ గ్రామీణ ప్రాంతం నుండి వచ్చె మహిళలకు, ఉన్నత చదువులు చదివే విధ్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఉచిత బస్ ప్రయాణం చేస్తున్న మహిళలతోఆయన మాట్లాడారు ప్రయాణీకుల ఉచిత బస్ ప్రయాణం పై మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. అంతేగాక నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలో ఎవరైనా పర్మిషన్ లేనిది అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిలా కలెక్టర్ రాహుల్‌రాజ్ హెచ్చరించారు. భవన నిర్మాణాలు చేపట్టె వారు ప్రభుత్వ అనుమతితో నిర్మించాలని జిల్లా కలెక్టర్‌రాహుల్‌రాజ్ సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్, తహాశీల్దార్ కమలాద్రి, ఎంపిడివో మధులత, మున్సిపల్ కమీషనర్ జైత్‌రాంనాయక్, వెటర్నరీ ఏడి జనార్ధరావు, తదితరులుపాల్గొన్నారు.

## ఎస్పీఆర్గానిక్స్ ప్రమాద బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా

**సంగారెడ్డి మున్సిపాలిటి జులై 6 .ప్రభాతవార్త:**

ఎస్బీఆర్గనిక్స్ బాదితులకు అండగా ఉంటామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్‌రాజనర్సింహ్మ అన్నారు. శనివారం హైదరబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డిజిల్లా హత్నూర మండలం చందాపూర్ గ్రామం పరిధిలోని, ఎస్బీఆర్గనిక్స్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల వారికి నష్టపరిహారం చెక్కులను పంపిణిచేశారు. ప్రమాద సమయంలో ఇచ్చిన హామీమేరకు పరిశ్రమయాజమన్యంతో కుదిరిన ఒప్పందమేరకు ఓక్కోకుటుంభానికి 41లక్షల పరిహారం ఇచ్చేందుకు యాజమాన్యం ఒప్పుకుంది. నష్టపరిహారం చెక్కలను ఇవ్వడంతో పాటు వారిని ఓదార్చి, బాదితకుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ ఎం.డి.సుబ్బారావు, సిఇఓ అభినవ్ తదితరులు పాల్గోన్నారు. ఎప్రిల్ 3న, జరిగిన ప్రమాదంలో కంపెని డైరెక్టర్ రవికుమార్‌తో పాటు ఐదు మంది ఉద్యోగులు మృతి చెందిన విషయం తెలిసిందే.

# డివిజన్ అభివృద్ధికి సహకరించండి

## -జిహెచ్ఎంసి కమిషనర్‌తో కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జులై 6, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి సహకరించాలని జిహెచ్ఎంసి కమీషనర్ ఆమ్రపాలిని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ కోరారు. హైద్రాబాద్‌లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం అనంతరం కార్పోరేటర్ పుష్పనగేష్ కమీషనర్ ఆమ్రపాలిని మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలమొక్కను అందించి డివిజన్ అభివృద్ధికి వినతి చేశారు. రాయసముద్రం చెరువు, శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్, కాకతీయ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఓల్డ్ రామచంద్రాపురంలో ఉన్న మీట్ మార్కెట్‌ల కొరకు నిధులు మంజూరు చేయాలని కమీషనర్‌కు వినతి పత్రం అందచేసిట్లు కార్పోరేటర్ పేర్కొన్నారు. వినతి పత్రానికి కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పోరేటర్ వివరించారు.

# రావుస్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

## -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్


**సదాశివపేట, జులై 6, ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిబంధనలు ఉల్లగించిన పట్టణంలోని రావుస్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. పట్టణంలోని రావుస్ పాఠశాల ముందు శనివారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ రావుస్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాఠశాల ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం 2022లో ప్రభుత్వ అనుమతి పొందకుండా పాఠశాలను కొనసాగించారని విచారం వ్యక్తం చేశారు. 2022 విద్యాసంవత్సరంలో సుప్రీత్ పాఠశాలలో 3వ తరగతిలో చేరి 4వ తరగతిని రావుస్ పాఠశాలలో పూర్తి చేసుకున్నాడన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీటు రావడంతో సుప్రీత్ రావుస్ పాఠశాల అందచేసిన టిసి, బోనాఫయిడ్‌లను వర్గల్ గురుకుల పాఠశాలలో అందచేయడంతో 2022 విద్యా సంవత్సరంలో రావుస్ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని, పెన్ ననెంబరు లేదని, పాఠశాలలో చేర్చుకోకుండా వెనక్కి పంపించారన్నారు. గురుకుల పాఠశాల తిరస్కరించిన విషయాన్ని విద్యా అధికారి, పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోవడంతోనే పాఠశాల ముందు ధర్నాకు దిగామన్నారు. పాఠశాల ముందు ధర్నా నిర్వహిస్తుండటంతో పాఠశాల యాజమాన్యం అక్కడికి చేరుకుని 10 రోజుల్లో పిన్ నంబర్ ఇస్తామని హామి చేయడంతో ధర్నాను విరమించామన్నారు. 10 రోజుల్లో యాజమాన్యం తను చేసిన హామిని నిలబెట్టుకోకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలో విద్యను అందుకుని ఇతర పాఠశాలలకు వెళ్లేందుకు టిసిలు ఇవ్వడంతో యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల వారు వేలాదిగా ఫీజులను వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, బట్టలు లాంటివి కొనాలని హుకుం జారీ చేస్తూ విద్యార్థులను, వారి తలిదండ్రులను నరకయాతన పడేలా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల జీఓ 1కి విరుద్దంగా కొనసాగుతోందని, ఒక పాఠశాలకు అనుమతి పొంది రెండు పాఠశాలలను ఏ విధంగా నడుపుతున్నారని ప్రశ్నించారు. డిఈఓ వెంటనే పాఠశాలపై చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తు బూడిలో పోసిన పన్నీరులా కాకుండా చూడాలని వినతి చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎం శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్‌రాజు, రమేష్, శివ, విద్యార్థి తండ్రి సురేందర్‌లు పాల్గొన్నారు.

# పెద్దచింతకుంట గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**నర్సాపూర్ జూలై 6. ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి పలు అభివృద్ధి పనులను అంగన్‌వాడి కేంద్రాన్ని, పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించి గ్రామంలో ఉన్న ప్రకృతి వనం లో నాటిన మొక్కల గురించి తెలుసుకున్నారు ఎలాంటి మొక్కలు నాటుతున్నారు. ఏవిదంగా సంరక్షిస్తున్నారు మొక్కలు బతుకడానికి ఏ చర్యలు తీసుకుంటున్నారు అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలను సందర్శించారు పదవ తరగతి విద్యార్థులతో పిజిక్స్ టీచర్ గామారి పిజిక్స్ ఫాఠాలు భోధించారు. ఫిజిక్స్‌ను ఎలా ఎలా నేర్చుకోవాలో అన్ని మెళుకువలను నేర్పిస్తు పిజిక్స్ సిద్ధాంతాలను భోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపాఠశాలలో బదిలీ అనంతరం సరిపడా ఉపాధ్యాయులు ఉన్నారని అడిగారు. ఈ సంవత్సరం విద్యార్థులు వార్షిక పరీక్షల్లో పది శాతం జిపిఎ ను సాధించాలన్నారు. పాఠశాలలో చెట్లతో పచ్చదనం చాలా ఆహ్లాదకరంగా ఉందని పాఠశాల నిర్వాహకులను అబినందించారు. ఈ పాఠశాలలో 300 వందల మొక్కలు నాటడం గొప్పవిషయమని పేర్కొన్నారు. రానున్న కొద్ది రోజుల్లో గ్రౌండ్ బెస్ట్ లెర్నింగ్ అనే కార్యక్రమం చేపడతామని ఇందు కోసం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల తహాశీల్దార్ కమలాద్రి, ఎంపిడివో మధులత, గ్రామ మాజీ సర్పంచ్ గుండెశివకుమార్ గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.




.పెద్దచింతకుంట పాఠశాలలో విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు భోదిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని టి.మురళికృష్ణ హోల్ సెల్ కిరాణా షాప్‌లో శనివారం టాస్క్‌ఫోర్స్, టూ టౌన్ పోలీసులు దాడి చేసి రూ.1,46,130 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కాటన్ డబ్బాలతో హోల్ సెల్‌గా అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేయగా మురళికృష్ణ హోల్ సెల్ కిరాణా షాప్‌లో మురళి(40) వద్ద రూ.1,46,130 విలువల గల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మే రకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో హుండీ చోరీ

**అల్లాదుర్గం, జులై 6, ప్రభాతవార్త:**



పెద్దమ్మతల్లి ఆలయంలో హుండీని దొంగలించిన దుండగులు

గుర్తు తెలియని దొంగలు జాతీయ రహదారి పక్కనే గల ఆలయాలను దోచుకుంటూ పోలీసులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నారు. ఇటివల అల్లాదుర్గం పోలీస్ సర్కిల్ పరిధిలోని బోడుమట్పల్లి గ్రామ పరిధిలో 161 జాతీయ రహదారి పక్కలో గల వీరభద్రుని ఆలయంలో దొంగలు దొంగతానికి పాల్పడ్డారు. ఆలయంలో వీరభద్రుడి నగలు, పక్కనే గల భద్రకాళి అమ్మవారి బంగారు తాళిబొట్టు, ముక్కుపుడుక ఇతర బంగారు వస్తువులను దొంగల తస్కరించారు. ఆలయంలో జరిగిన దొంగతనం సిసి పుటేజ్‌లో నమోదు అయింది. ముగ్గురు వ్యక్తులు ఆలయంలో చోరీ చేసినట్లు సిసి పుటేజిలో కానవస్తున్నా ఇప్పటి వరకు దొంగలను పట్టు కోవడంలో పోలీసులు విఫలం అయ్యారు. వీరభద్రుడి ఆలయంలో చోరీ జరిగిన విషయాన్ని భక్తులు మరిచిపోకముందే మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులోని పెద్దమ్మతల్లి ఆలయంలో దొంగలు చోరీ చేశారు. శనివారం ఆలయ తలుపులు తెరిచిన అర్చకులు ఆలయంలో చోరి జగినిట్లు గుర్తించి గ్రామస్థులకు సమాచారం అందించారు. ఆలయ పరిసరాల్లో గాలించగా దొంగతనానికి గురైన హుండీ కానవచ్చింది. హుండీలో తులం బంగారం, తెలం వెండి, నగదును దొంగలు దోచుకు పోయారని గ్రామస్థులు తెలిపారు. ఇంతకు ముందు సైతం ఆలయంలో రెండు పర్యాయాలు చోరి జరిగిందని, అయినా పోలీసులు దొంగలను గుర్తించడంలో సఫలీకృతులు కాలేకపోతున్నారని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో దొంగతనం జరిగిన విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ బలరాంరెడ్డి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి క్లూస్ టీంతో చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నారు.

# గజ్వేల్ కోర్టు ఏజిపిగా కిరణ్‌సాగర్‌రావు

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):**

గజ్వేల్ కోర్టు ఏజిపిగా కిరణ్‌సాగర్‌రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజిపిగా కిరణ్‌సాగర్‌రావును నియమించినందుకు గజ్వేల్ బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు నిధుల కరువు

## -జిహెచ్ఎంసి ముందు కార్పొరేటర్ల ఆందోళన

**రామచంద్రాపురం, జులై 6, ప్రభాతవార్త:** భారతీ నగర్ డివిజన్‌కు గత 7 మాసాలుగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావకపోవడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని డివిజన్ కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం హైద్రాబాద్‌లోని జిహెచ్ఎంపి ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ హాజరై నిధులు విడుదల చేయాలని కార్పోరేటర్‌లతో కలిసి ప్లకార్డులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ పనులు, కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులకు నిధులు లేక అభివృద్ధి ఆగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. డివిజన్ అభివృద్ధికి అధిక నిధులు విడుదల చేయాలని కార్పోరేటర్ సింధూ డిమాండ్ చేశారు.

## జునోసిడ్ డే సందర్భంగా పెంపుడు జంతువులకు రేబీస్ టీకాలు

### -మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, జులై 6, ప్రభాతవార్త ః**

రేబీస్ వ్యాధి నివారణకు ఖచ్చితంగా పెంపుడు జంతువులకు టీకాలు వేయించుకోవాలిన రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ సూచించారు. శనివారం నాడు ప్రపంచ జూనోసిస్ దేను పురస్కరించుకొని పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో రేబీస్ టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల వయసు పైబడిన పెంపుడు కుక్కలకు మరియు పిల్లులకు ఉచితంగా రాబీస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం వెటర్నరీ డాక్టర్ తిరుపతితో పాటు పలువురు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**చిన్నశంకరంపేట, జూలై 6, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని చిన్నశంకరంపేట తహసీల్దార్ మన్నన్ తెలిపారు. శనివారం పట్టణంలో అమ్మ పేరిట మొక్క అనే నినాదంతో ప్రధాని మోది పిలుపు మెరకు బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్ పాల్గొని మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాలోని ప్రధాన రహదారుల వెంట మొక్కలను నాటించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి పౌరుడు భాధ్యత యుతంగా తమ పరిసర ప్రాంతాలలో మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అశోక్, దశరథం, మంజూల, శ్రీనివాస్, సక్రునాయక్‌లు పాల్గొన్నారు.



సురభి కళాశాల హాస్టల్‌లో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనుష

## హాస్టల్‌లో ఆహార పదార్థాల తనిఖీ

**సిద్దిపేట అర్బన్, జూలై 6, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో గల సురభి మెడికల్ కాలేజీలో ఇటీవల 15 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే! ఈ క్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనుష శనివారం సురభి మెడికల్ కాలేజీలోని హాస్టల్‌లో అహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం పలు అహార పదార్థాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని అమె తెలిపారు. హాస్టల్‌లో మాత్రం ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరిగలేదన్నారు. కాగా పిడిఎస్ తదితర విద్యార్థి సంఘాల సురభి మెడికల్ కాలేజీ హాస్టల్‌లోని అహార పదార్థాలను పరిశీలించి అస్వస్థతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల మనోవికాసానికి, ప్రభుత్వ పాఠశాలల

## బలోపేతానికి అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి : ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

**నంగునూర్, జూలై 6, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు కల్పించి ఉపాధ్యాయ లోకంలో సంతోషాన్ని నింపామని ఎమ్మెల్యే కూర రత్తోంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నర్మెట ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన గాడిపల్లి ఉపేందర్‌రెడ్డి అభినందన సన్మాన శనివారం పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపేందర్‌రెడ్డి సేవలను అయన ప్రశంసించారు. డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కాగా ఉద్యోగ విరమణ పొందిన ఉపేందర్‌రెడ్డి నర్మెట ఉన్నత పాఠశాలల నుంచి పదో తరగతిలో 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించారు. 8 మంది విద్యార్థులకు రూ. 5వేల చొప్పున రూ.40 వేలు అందించి విద్యార్థుల్లో స్ఫూర్తిని ని ంపారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు శశిధర్‌శర్మ, ఇంద్రసేనారెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, మండల నోడల్ అధికారి ప్రభాకర్‌రావు, అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చందన, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపుతాం : సీఐ

**హుస్నాబాద్, జూలై6, ప్రభాతవార్త** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు పంపుతామని హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం రోజున సాయంత్రం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్థానిక ఎస్ఐ తోట మహేష్, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌లోకి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు కచ్చితంగా వాహనాలకు సంబందించిన ధృవపత్రాలను వద్ద ఉంచుకోవాలని, ప్రతీ వాహనానికి కచ్చితంగా నంబర్ ప్లేట్లు బిగించుకుని ట్రాఫిక్ నిబందనలు పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహణదారులు ప్రమాదాలకు గురైతే వారి కుటుంబాల పరిస్థితి ఏంటో ఒక్క సారి ఆలోచన చేసుకోవాలన్నారు. జూలై 1నుండి దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలయ్యాయని, ఈ చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. అనవసరంగా కేసుల పాలై జీవితాలు పాడుచేసుకోవద్దన్నారు. ప్రభుత్వ నిబందనలు ఉల్లంగించే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## తంజిముల్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలి

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో ఉన్న తంజిముల్ మసాజిద్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోకపోవడంతో గత కొన్ని నెలలుగా ఇంచార్జ్ అధ్యక్షునితో కమిటీ కొనసాగుతుంది. ఈ క్రమంలో తంజిముల్ మసాజిద్ అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు వజీర్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్ళగా అతి త్వరలో ఎన్నికలు నిర్వహించి కమిటీని నియమించాలని ఎన్నికల అధికారి జహంగీర్‌ను కోరినట్లు కమిటీ సభ్యులు మహ్మద్ అబ్దుల్ సాజిద్, షాహెద్, సాబేర్‌అలీలు తెలిపారు.

## కోర్టు ఏర్పాటుకు భవనం పరిశీలన

**పటాన్‌చెరు, జూలై 6, ప్రభాతవార్త:** జిన్నారం మండల కేంద్రంలో మంజూరైన జ్యూడిషియల్ మెజిస్టిక్ ఫస్ట్‌క్లాస్ కోర్టు ఏర్పాటుకు శనివారం జిల్లా జడ్జ్ భవాని చంద్ర భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు ఏర్పాటుకు భవనం అన్ని విధాలుగా సానుకూలంగా ఉందని తెలిపారు. అతి త్వరలోనే కోర్టు ప్రారంభానికి కృషి చేస్తామని న్యాయవాదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నర్సాపూర్ బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ దాసరి శ్రీధర్‌రెడ్డి, జిన్నారం తహసీల్దార్ బిక్షపతి, సీఐ సుధీర్, ఎస్ఐ విజయ్‌రావు, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ క్రషర్ ఏర్పాటు నిలిపివేయండి

**పటాన్‌చెరు, జూలై 6, ప్రభాతవార్త:** జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 286 ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా క్రషర్ ఏర్పాటుకు పనులు నిర్వహిస్తున్నారని రాళ్లకత్వ గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో శనివారం మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించారు. అక్రమ క్రషర్ ఏర్పాటును తక్షణమే అధికారులు అడ్డుకొని నిలిపివేయాలని కోరారు. అలాగే ఈ అక్రమ క్రషర్ కు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలకు వ్యతిరేకంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులను శుభాక్షాంక్షలు పి.చంద్రశేఖర్‌రెడ్డి

**నిజాంపేట (ఖేడ్), జూలై 6 ప్రభాతవార్త:** నిజాంపేట మండల పరిధిలోని బాచేపల్లి గ్రామ సీనియర్ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌గౌడ్ కుమారుడు శరన్‌గౌడ్ కుమారుడి నామకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పి. చంద్రశేఖర్‌రెడ్డి. కాగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి మాజీ సీడీసీ చైర్మన్, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్, పోచయ్య కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నేతలు జీవులనాయక్, మాజీ ఎంపీపీ సుదర్శన్, శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి, ఎర్ర రవి, జానిపటేల్, బి.రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం బిజెపి ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ చారి

**పటాన్‌చెరు, జూలై 6, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ బీజెపి పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడిగా బొల్లారం మున్సి పల్‌కు చెందిన సీనియర్ నేత శ్రీకాంత్ చారి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ పదవి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, క్రమ శిక్షణగల కార్యకర్తగా పనిచేస్తానని పార్టీ పదవిలో నియమించినందుకు పార్టీ సీనియర్ నేతలకు, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులకు రోబోటిక్స్ ఇన్‌అకాడెమిక్స్‌పై అవగాహన

## డిఈఓ వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి టౌన్, జులై 6, ప్రభాతవార్త:** విద్యారంగంలో నూతనోద్యాయాన్ని చూపించే లక్ష్యంతో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో జిలాలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం రోబోటిక్స్ ఇన్‌అకాడెమిక్స్‌పై అవగా హన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలోని ఇస్నాపూర్, పోతిరెడ్డిపల్లి, సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, తొగర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8, 9వ తరగతుల్లోవిద్యను అందుకుంటున్న 650 మంది విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించామన్నారు. ఈ సందర్భంగా రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు ప్రోగ్రాం వ్యవస్థాపకులు, డైరెక్టర్ కోమరిగిరి సహాదేవ్ మాట్లాడుతూ రోబోటిక్స్ అనే ఉత్తేజకరమైన ప్రపంచానికి విద్యార్థులను పరిచయం చేయడం, ఆరి సమస్యల పరిష్కార నైపుణ్యాలను, సృజనాత్మకమైన ఆలోచన నైపుణ్యాలను పెంపొందించడానికి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా తెలంగాణలోని 14 జిల్లాల్లోని 230 పాఠశాలల్లో 34,571 మంది విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో సిఎంఓ వెంకటేశం, ఎఎంఓ అనురాధ, సంస్థ ప్రతినిధుల ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బోరవెల్లి జశ్వంత్, జిల్లా సైన్స్ అధికారి పి సిద్దారెడ్డి, కొండాపూర్ ఎంఈఓ బీమ్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల దశరథ్, పాఠశాల రోబోటిక్స్ ఇంచార్జి బబి నరేందర్, రోబోటిక్స్ ఇంజనీర్స్ క్లబ్ కో-ఆర్డినేటర్, ఇన్నోవేషన్ శిక్షకులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

## ఆదర్శప్రాయుడు శ్యామప్రసాద్ ముఖర్జీ

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**హుస్నాబాద్, జూలై6, ప్రభాతవార్త** ఆదర్శప్రాయుడు శ్యామప్రసాద్ ముఖర్జీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా పట్టణంలోని 8వవార్డులో పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 8వ వార్డులోశక్తికేంద్ర ఇంచార్జీ నాగార్జునతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండకూడదని జమ్మూకాశ్మీర్‌లో 370ఆర్టీకల్ రద్దు కోసం తన ప్రాణాలను తృనప్రాయంగా అర్పించారని గుర్తు చేశారు. నేటి తరంయువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని సూచించారు. ఆయప వివిధ వార్డుల్లో నిర్వహించిన శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, నాయకులు తోట స్వరూప, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, లక్ష్మణ్, సమ్మయ్య, మహేష్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. నిర్వహించిన కార్యక్రమాలలో ప్రధాని మోడీ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు మొక్కలు నాటారు.

### మాయికోడ్‌లో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మాయికోడ్‌లో మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

**మనూర్, జులై 6, ప్రభాతవార్త:** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురష్కరించుకుని భారతీయ జనతా పార్టీ నాయకులు మండలంలోని మాయికోడ్ గ్రామంలో శనివారం మొక్కలు నాటారు. పార్టీ మండల అధ్యక్షులు ఈశ్వరప్ప అధ్యక్షతన జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, కొల్కూర్ రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ నర్సింహారెడ్డి, చర్యల రాములు, నియోజకవర్గవర్గ కన్వీనర్ రజినీకాంత్, జిల్లా యువమోర్చ అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, రామకృష్ణ, అరుణ్‌రాజ్, కృష్ణ, విజయ్, శంకర్, బీరప్ప, రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, ఆయా మండలాల అధ్యక్షులు శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

### రామాయంపేటలో..




శ్యాంప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 6, ప్రభాతవార్త ః** భారతీయ జనతా పార్టీ (బిజెపి) రామాయంపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జి జయంతి కార్యక్రమానిన ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు వారు శ్యాంప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకర్యాక్రమంలో బిజెపి పట్టణ అద్యక్షులు దమ్మయ్యగారి భానుచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దయానందరెడ్డి, రాష్ట్ర నాయకులు నవాత్ రాజేంద్రప్రసాద్, బిజెవైఎం పట్టణ అద్యక్షుడు పోచమ్మల కన్నయ్య, సీనియర్ నాయకులు జంగంపల్లి శంకర్‌గౌడ్, వెలుముల రమేష్, బాసం నరేష్, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దెగుల్‌వాడీలో సేవాలాల్ విగ్రహా ప్రతిష్టపన

**కంగ్టి, జూలై 6 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని దెగుల్‌వాడీ దేవనాయక్ తండా వాసులు జై భవాని జై సేవాలాల్ మందిర విగ్రహన్ని శనివారం నాడు వారి కులదైవమైన భవాని, సేవాలాల్ నూతన మందిరం నిర్మించి ప్రతిష్టాపన చేశారు. అనంతరం విగ్రహన్ని తమ వేశాధారణాలతో భక్తి మార్గంతో గ్రామస్థులందరూ సేవాలాల్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. కాగా పూజారి విశ్వనాథ్ మాట్లాడుతూ తండలో ఆదివారం నుంచి సప్తహ, భజన కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. గురు వారం రోజున జై భవాని, సేవాలాల్ మహారాజ్ కలష ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని గిరిజన సోదరులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## 30 పాఠశాలల్లో స్టేషనరీ పంపిణీ

**పుల్కల్, జులై 6, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని 30 ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు శిక్షణా సంస్థ ద్వార నోటు పుస్తకాలు, స్టేషనరీలను శనివారం పంపిణి చేశారు. పుల్కల్, చౌటకూరు మండలాల్లోని 30 పాఠశాలల్లో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు గత 12 సంవత్సరాలుగా స్టేషనరీ పంపిణి కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు శిక్షణాం సంస్థ నిర్వాహకులు మల్లికార్జున్, ప్రవీణ్, సిద్దు, శ్రీకర్‌లు తెలిపారు. పంపిణి కార్యక్రమాల్లో చౌటకూరు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు సుభాష్‌బాబు, శ్రీకాంత్, శశిధర్, గోపికృష్ణ, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్‌ను కలిసిన సతీష్‌గౌడ్



**తొగుట, జూలై 6, ప్రభాతవార్త :** మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను ఎర్రవెల్లి ఫాం హౌస్‌లో మండల పరిధిలోని తుక్కాపూర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు తొగుట మండల గౌడ సంఘం సోషల్ మీడియా కన్వీనర్ దూలం సతీష్‌గౌడ్ మర్యాదపూర్వకం కలిశారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ నేతృత ్వంలో తిరిగి అధికారంలో కి వచ్చితీరుతామని సతీష్‌గౌడ్ అన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని రెండు గేదెలు మృతి

**బెజ్జంకి, జూలై 6, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో రెండు గేదెలు మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన రైతు బొనగం శ్రీనివాస్‌కు చెందిన మూడు గేదెలు అర్ధరాత్రి రోడ్ద దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందగా మరో గేదె తీవ్ర గాయాలకు గురైంది. గేదెల విలువ సుమారు రూ. 2 లక్షల విలువ ఉంటుందన్నారు. గేదెల మృతికి కారణమైన వాహనాన్ని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రైతు శ్రీనివాస్ కోరారు.

## ముక్తాపూర్‌లో మందుల కిట్ పంపిణీ

**నాగల్‌గిద్ద, జులై 6, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో శనివారం ఆశ వర్కర్ మందుల కిట్‌ల ను ఆశ వర్కర్ రేణుక పంపిణి చేశారు. వర్షాకాలంలో ప్రజలు అనారో గ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజలకు మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణి చేసినట్లు రేణుక తెలిపారు. మందు కిట్‌లు అందు కున్న ప్రజలు కిట్‌లను సద్విని యోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని రేణుక సూచించారు.



ముక్తాపూర్‌లో మందుల కిట్‌లను పంపిణి చేస్తున్న ఆశ వర్కర్ రేణుక

## ఎల్లగౌడ్‌ను సన్మానించిన పోలీసు అధికారులు

**కొండపాక, జూలై 6, ప్రభాతవార్త** కొండపాక మండల పరిధిలోని వెలికట్ట క్రాస్‌రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన భవనం యాజమాని దుద్దెడ ఎల్లగౌడ్ సిసి కెమెరాలను రోడ్డు వైపుకు ఏర్పాటు చేసినందుకు ఎల్లగౌడ్‌ను తొగుట సిఐ లతిఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్‌లు శాలువాతో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెలికట్ట క్రాస్‌రోడ్డు నాలుగు కూడళ్ళతో ఏర్నాడిన రోడ్డు మార్గం అన్నారు. అక్కడ ప్రతి నిత్యం ఎంతో మంది ప్రయాణికులు, ప్రజలు ఉంటారని వారికి ఎటాంటి ఇబ్బంది కలిగిన ఎల్లగౌడ్ ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా తెలుసి పోతుందని తెపిపారు. తన స్వార్థమే కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసిన మంచి పనికి అయనను ఘనంగా సన్మానించమన్నారు. దొంగతనాలు కాని, ఎలాంటి గొడవలు కాని, ప్రమాదలుకాని జరిగితే సిసి కెమెరాల ద్వారా వెంటనే పట్టుకొనే వీలు కలుగుతుందనా న్నరు. ఒకవైపు రాజీవ్ రహదారి , మరో వైపు జాతీయ రహదారి ఉండడంతో ప్రతి నిత ్యం ఇక్కడ ప్రజలతో రద్దిగా ఉంటుందన్నారు. దుకానదారులు తప్పని సరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు.

## పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలి

### -ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత

**వర్గల్, జులై 6 (ప్రభాతవార్త):** చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, తద్వారా వారికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వర్గల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వేలూరు అంగన్వాడీ కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ఆరేళ్ళలోపు చిన్నారుల బరువు, ఆరోగ్య పరిస్థితులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగిన బరువు ఉండాలని, ఒకవేళ తక్కువ ఉంటే వారికి వివిధ రకాల పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. దీంతో శక్తివంతమైన శరీరం, జీవన పరిమాణం పెరుగుతుందన్నారు. నిర్లక్ష్యం చేసిన పక్షంలో పోషకాహార లోపం ఫలితంగా వివిధ రకాల వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు చిన్ననాటి నుండే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బరువు కొలిచే కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణారెడ్డి, అంగన్వాడీ సిబ్బంది హరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రోహిత్‌రావు ఆదేశంతో... కాట్రియాలలో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభం



డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి

**రామాయంపేట, జూలై 6, ప్రభాతవార్త ః** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం నాడు రామాయంపేట మండల కాట్రియాల గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎంఎస్ఎస్ఓ సభ్యుడు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముందుగా డ్రైనేజీ పనులు ప్రారంభించామని, అనంతరం సిసి రోడ్డు పనులు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంఎస్ఎస్ఓ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న మొనగారి రాజు, నక్క రాములుగౌడ్

## బాబు జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు

**గజ్వేల్, జులై 6 (ప్రభాతవార్త):** బాబు జగ్జీవన్‌రాం పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బాబూజీగా పేరుగాంచిన గొప్ప మహనీయుడని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌లు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో బాబు జగ్జీవన్‌రాం వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత పార్లమెంట్‌లో 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా వ్యవహరించారని తెలిపారు. 1946లో జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి చిన్న వయస్కుడైన బాబు జగ్జీవన్‌రాం మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు వాహెద్, నాయకులు అజ్గర్, మతీన్, సమీర్, సురేష్, పొన్నాల కుమార్, లక్ష్మారెడ్డి, అజార్, గుండు లక్ష్మణ్, సత్యం, అక్కారం యాదగిరి, మల్లారెడ్డి, మోచి ప్రభాకర్, లక్ష్మణ్, భాస్కర్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట అర్బన్‌లో..

**సిద్దిపేట అర్బన్, జూలై 6, ప్రభాతవార్త :** స్వతంత్ర సమరయోధుడు, కేంద్ర మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో గల అయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి అనంద్, ముత్యాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ రియాజ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన బడుగు బలహీన వర్గాలకు, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు గంప మహేందర్‌రావు, కలిమొద్దీన్, సతీష్, లక్ష్మీ, అంజయ్య, మంద పాండు, సాంబమూర్తి, మహేందర్, మహిపాల్‌రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్‌రామ్‌కు కాంగ్రెస్ నివాళులు



బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** మాజీ ఉప ప్రధాన మంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురష్కరించుకుని శనివారం కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. పట్టణ శివారులోని పస్తాపూర్‌లో గల బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్‌నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు వి రాములు, మొగుడంపల్లి మండల మాజీ ఎంపిపి అధ్యక్షులు హెచ్ గుండారెడ్డి, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి మల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ అక్బర్‌హుస్సేన్, మైనార్టీ సే అధ్యక్షులు జమీలుద్దీన్, నాయకులు బర్కత్ బాయ్, అయూబ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో బాబుజగ్జీవన్‌రామ్‌కు నివాళులు



**ఝరాసంగం, జులై 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ ఉప ప్రధాన మంత్రి దివంగత బాబు జగ్జీవన్‌రామ్‌కు అధికారులు, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురష్కరించుని కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాబుజగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ సంఘం అధ్యక్షులు చింతల గట్టు శివరాజ్, మండల పరిషత్ సూపరిండెంట్ మారుతి, జూనియర్ అసిస్టెంట్ జనార్ధన్, విట్ఠోబా, అధికారులు, నాయకులు ఎజాజ్ బాబ, ఆరీప్, విద్యాసాగర్, అంబేద్కర్, ఇమ్రాన్, ప్యాలరం మాజీ ఉప సర్పంచ్ మాణిక్యం, సుధాకర్‌రెడ్డి, సురేష్, ఈశ్వర్ డీలర్, నర్సింలు, కిరణ్, రమాకాంత్, కండక్టర్ శంకర్, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు




బాబు జగ్జీవన్‌రామ్‌కు పూలమాల వేసి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, తదితరులు

**పటాన్‌చెరు, జూలై 6, ప్రభాతవార్త:** బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరువులోని జాతీయ రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమావేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, స్థానిక నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

